మాంసం తినడంలో మనమే టాప్

- పరిమాణంలో 1వ స్థానం, తినేవారి సంఖ్యలో 7వ స్థానం
- ఎన్ఎంఆర్ఐ, నేషనల్ హెల్త్, ఫ్యామిలీ సర్వే నివేదిక వెల్లడి

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): దేశంలో మాంసాహార వినియోగంలో పరిమాణం పరంగా తెలంగాణ మొదటిస్థానంలో నిలిచింది. ఈ మేరకు నేషనల్ మీట్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(ఎంఎంఆర్ఐ) సర్వే స్పష్టంచేసింది. తెలంగాణలో సగటున ఒక్కొక్కరు నెలకు 2 కేజీల మాంసం తింటున్నట్టు వెల్లడించింది. అలాగే తినేవారి సంఖ్యాపరంగా చూసుకుంటే తెలంగాణ ఏడో స్థానంలో ఉందని జాతీయ ఆరోగ్య, కుటుంబ సర్వే నివేదిక తెలిపింది. అత్యధికంగా నాగాలాండ్‌లో ప్రజలు నాన్‌వెజ్ తింటున్నట్టు వెల్లడించింది. అక్కడ జనాభాలో 99.8శాతం మంది మాంసాహారం తింటున్నట్టు పేర్కొంది. ఒక్కోరాష్ట్రంలో ఒక్కోరకమైన మాంసాహారం ఎక్కువగా తింటున్నట్టు తెలిపింది. నాగాలాండ్, బెంగాల్‌లో ప్రజలు చేపలు, తెలంగాణ, ఏపీ, తమిళనాడులో చికెన్, మటన్‌తో పాటు చేపలు ఎక్కువగా తింటారని వెల్లడించింది. అలాగే ఒడిశాలో ప్రజలు రొయ్యలను ఇష్టంగా భుజిస్తారని పేర్కొంది. త్రిపురలో ప్రజలు పందిమాంసం ఎక్కువగా వినియోగిస్తున్నట్టు తెలిపింది. గోవాలో చేపలు, పీతల వంటి సీఫుడ్ వినియోగం ఎక్కువ అని సర్వే స్పష్టంచేసింది.

రాష్ట్రం	నాన్‌వెజ్ తినేవారి సంఖ్య(శాతం)
నాగాలాండ్	99.8
బెంగాల్	99.3
కేరళ	99.1
ఏపీ	98.25
తమిళనాడు	97.65
ఒడిశా	97.35
తెలంగాణ	97.4
జార్ఖండ్	97
త్రిపుర	95
గోవా	93.8

కలెక్టర్ సార్.. న్యాయం చేయండి

- ప్రభుత్వం ఇచ్చిన భూమిని ఫారెస్ట్ అధికారులు గుంజుకుంటున్నారు
- జిల్లా కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధురాలి నిరసన

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిరసన తెలుపుతున్న స్వాతంత్ర్య సమరయోధురాలు గౌరు మల్లక్క

కృష్ణ కాలనీ, జూన్ 2: 2018లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం తనకిచ్చిన భూమికి ఫారెస్ట్ అధికారులు అడ్డుపడుతున్నారని, తనకు కలెక్టర్ సార్ న్యాయం చేయాలని ఓ స్వాతంత్ర్య సమరయోధురాలు వేడుకుంది. సోమవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నాగారం గ్రామానికి చెందిన గౌరు మల్లక్క ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన తెలిపింది. ఈ సందర్భంగా మల్లక్క మాట్లాడుతూ.. 2018లో రాష్ట్ర అవతరణ దినోత్సవం నాడు అప్పటి సీఎం కేసీఆర్ స్వాతంత్ర్య సమరయోధులకు వ్యవసాయ భూములను ఇచ్చారని గుర్తుచేశారు. ఈ క్రమంలో తనకు మహాముత్తారం మండలంలో సర్వే నంబర్ 347లో 10 ఎకరాల భూమిని కేటాయించారని తెలిపారు. తహసీల్దార్, ఆర్డీవోలు వచ్చి హద్దులు పెట్టి భూమిని డిక్లేర్ చేశారని, పట్టాపాస్ బుక్కు త్వరలోనే ఇస్తామని హామీ ఇచ్చినా ఇప్పటికీ ఇవ్వకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు ఆవేదన వ్యక్తంచేశారు. కొంతకాలంగా ఫారెస్ట్ అధికారులు ఈ భూమి రిజర్వ్ ఫారెస్ట్‌దని అడ్డుకోవడంతో మళ్లీ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశానని తెలిపారు. జాయింట్ సర్వేయర్‌కు నివేదికి మేరకు అది రెవెన్యూ భూమేనని స్పష్టం చేసి, తనను సాగు చేసుకోమని సూచించారని పేర్కొన్నారు. పట్టా పాస్ బుక్కు ఇవ్వాలని ఆరేళ్లుగా ఆఫీసుల చుట్టూ తిరుగుతూనే ఉన్నామని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవంనాడైనా న్యాయం చేయాలని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలిపామని పేర్కొన్నారు. ఇప్పటికైనా కలెక్టర్ రాహుల్‌శర్మ, భూపాలపల్లి ఆర్డీవో స్పందించి తనకు పట్టా పాస్‌బుక్ ఇచ్చి న్యాయం చేయాలని కోరారు. భూపాలపల్లి సీఐ నరేశ్‌కుమార్, ఎస్ఐలు, ఆర్డీవో రవి చేరుకుని మంగళవారం ఈ విషయం కలెక్టర్ రాహుల్‌శర్మ దృష్టికి తీసుకెళ్తామని చెప్పడంతో మల్లక్క ఆందోళన విరమించారు.

చేపల మేతగా చికెన్ వ్యర్థాలు

ప్రజారోగ్యంతో వ్యాపారుల చెలగాటం

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): చికెన్, మటన్‌తో పోల్చుకుంటే కొవ్వు తక్కువగా ఉంటుందని చేపలు తినేవారికి చేదు వార్త. సముద్రం లేదా నదుల్లో పట్టే చేపలు తింటే ఫర్వాలేదు. కానీ, చెరువుల్లో పెంచే చేపలు తింటే మాత్రం అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నది. ఎందుకంటే.. చేపలకు వేస్తున్న మేత ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని వైద్యులు గుర్తించారు. చేపల మేతకు అవసరమైన ముడి పదార్థాల ధరలు పెరగడంతో కోళ్ల వ్యర్థాలను చేపలకు ఆహారంగా వినియోగిస్తున్నారు. దీంతో కొందరు భారీగా కోళ్ల వ్యర్థాలను సేకరించి, చేపల పెంపకందార్లకు అమ్ముతున్నారు. ఇది కాసులు కురిపిస్తుండటంతో కోళ్ల వ్యర్థాల వ్యాపారానికి భాగ్యనగరం అడ్డాగా మారింది. ప్రతి రోజూ హైదరాబాద్ నుంచి వందల టన్నుల చికెన్ వేస్ట్‌ను అక్రమంగా ఆంధ్రప్రదేశ్‌కు తరలిస్తున్నారు. కోళ్ల వ్యర్థాలతో చేపలను పెంచడం చట్టవిరుద్ధమైనప్పటికీ యథేచ్ఛగా ఈ దందాను కొనసాగిస్తున్నారు.

రాత్రి లోడింగ్.. తెల్లారేలోగా రవాణా

కొందరు వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి హైదరాబాద్‌లోని చికెన్ షాపుల్లో మిగిలిపోయిన వ్యర్థాలను సేకరిస్తున్నారు. అనంతరం వాటిని మూసాపేట, అంబర్‌పేట, అత్తాపూర్ తదితర ప్రాంతాల్లోని స్టాక్ పాయింట్లలో డంపింగ్ చేస్తున్నారు. చీకటి పడ్డాక ఆ వ్యర్థాలను కంటైనర్ లారీల్లోకి లోడ్ చేసి, తెల్లారేలోగా ఏపీలోని చేపల చెరువులకు తరలిస్తున్నారు. అలా ప్రతి రోజూ దాదాపు 300 టన్నుల చికెన్ వ్యర్థాలను తరలిస్తున్నట్టు సమాచారం. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉన్నదని పర్యావరణ వేత్తలు స్పష్టం చేస్తున్నారు.

హైదరాబాద్ సీఈ ధర్మాపై వేటు

అవినీతి ఆరోపణల నేపథ్యంలో అకస్మాత్తుగా రిలీవ్

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): ఇరిగేషన్ శాఖ సంగారెడ్డి, హైదరాబాద్ చీఫ్ ఇంజినీర్‌గా, ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్న కే ధర్మాను ఆ బాధ్యతల నుంచి తొలగించారు. ఆయనను ఇరిగేషన్ శాఖ ఈఎన్సీ జనరల్‌కు అటాచ్ చేశారు. ఈ మేరకు ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. తొలగింపునకు ప్రధాన కారణం అవినీతి ఆరోపణలేనని ఇరిగేషన్ శాఖలో జోరుగా చర్చ కొనసాగుతున్నది. హైదరాబాద్ చీఫ్ ఇంజినీర్‌గా కొనసాగుతున్న కే ధర్మాకు ఏడాది క్రితమే సంగారెడ్డి సీఈ బాధ్యతలను కూడా అదనంగా అప్పగించారు. రంగారెడ్డి జిల్లా బాచుపల్లిలో ఒక మాల్ నిర్మాణానికి ఎన్‌వోసీ మంజూరుచేసేందుకు దాదాపు రూ.కోటిన్నర డిమాండ్ చేసినట్టు ఆయనపై ఆరోపణలున్నాయి. సదరు బాధితుడు ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లగా, వెనువెంటనే ధర్మాను తప్పించినట్టు ఇరిగేషన్ వర్గాలు చర్చించుకుంటున్నాయి. ఎక్కడా పోస్టింగ్ ఇవ్వకుండా ఇరిగేషన్ ఈఎన్సీ జనరల్‌కు ప్రభుత్వం అటాచ్ చేసింది. ఇదిలా ఉంటే సీఈ ధర్మాపై ఆదినుంచీ అనేక ఆరోపణలున్నాయి. చెరువులు, నాలాల సమీపంలో భవనాల నిర్మాణాలకు ఎన్‌వోసీ తీసుకోవడం తప్పనిసరి. ఇదే అదనుగా భారీగా వసూళ్ల దందాకు తెర లేపినట్టు ఆరోపణలున్నాయి. ఇటీవలనే సంగారెడ్డి సర్కిల్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించి పలువురు అధికారులను పట్టుకున్నారు.

అమరుల కుటుంబాలకు 25 వేల భృతి ఏమైంది?

సీఎం రేవంత్‌రెడ్డిపై బీజేపీ ఎంపీ ఈటల ఫైర్

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): అమరవీరుల కుటుంబాలకు ప్రతి నెలా రూ.25 వేల చొప్పున భృతి ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ఏమైందని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. సోమవారం ఆయన నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. భృతితోపాటు అమరుల కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచేశారు. ఉద్యమకారులపై కేసులు ఎత్తివేస్తామని, 250 గజాల స్థలం ఇస్తామని మ్యానిఫెస్టోలో పెట్టి అమలు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. మూడు తరాల ఉద్యమ ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందని చెప్పారు. 1969లో ఇందిరాగాంధీ, బ్రహ్మానందరెడ్డి ప్రభుత్వాలు 369 మంది తెలంగాణ బిడ్డలను పొట్టనపెట్టుకున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ ఎవరో ఇస్తే వచ్చింది కాదని, పోరాటం, రక్తతర్పణ, ప్రాణత్యాగాల ఫలితంగా సాధించుకున్నామని చెప్పారు.

నేటినుంచి రెవెన్యూ సదస్సులు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 2(నమస్తే తెలంగాణ): రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ గ్రామంలో మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్టు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈనెల 20 వరకు ఈ సదస్సులు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ సదస్సులో భాగంగా అన్ని రెవెన్యూ గ్రామాలకు తహశీల్దార్‌తో కూడిన అధికారుల బృందం వెళుతుందని, భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి.. అక్కడే సమస్యలు పరిష్కరిస్తారని తెలిపారు. ఈ మేరకు సోమవారం సదస్సుల నిర్వహణపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవీయ కోణంలో భూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇప్పటివరకు రెండు విడతల్లో నిర్వహించిన సదస్సుల్లో 58వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని, ఇందులో 60% సమస్యలను పరిష్కరించినట్టు వెల్లడించారు. ఇందులో అధికంగా సాదా బైనామాలకు సంబంధించిన దరఖాస్తులు వచ్చాయని, ఈ అంశం కోర్టు పరిధిలో ఉన్నదని, దీనికి త్వరలో పరిష్కారం చూపుతామని ఆయన తెలిపారు.

ఫేక్ కాలేజీలపై ఉన్నత విద్యామండలి సీరియస్

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ) : అనుమతుల్లేకుండా ఇంజినీరింగ్ అడ్మిషన్లు కల్పిస్తున్న ఫేక్ కాలేజీలపై తెలంగాణ ఉన్నత విద్యామండలి కొరడా ఝుళిపించనున్నది. యూజీసీ, ఏఐసీటీఈ నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండానే అడ్మిషన్లు తీసుకుంటున్నట్టు ఫిర్యాదులు అందిన నాలుగు విద్యాసంస్థలకు నోటీసులు జారీచేయనున్నది. ఈ సంస్థలు ఐటీ కారిడార్‌లో నడుస్తున్నాయని ఫిర్యాదుచేశారు. ఈ విద్యాసంస్థలు కొన్ని డీమ్డ్ టు బీ వర్సిటీలతో ఎంవోయూలు కుదుర్చుకుని సీఎస్ఈ కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకుంటున్నాయని, క్లాసులను సైతం నిర్వహిస్తున్నట్టు మండలికి ఫిర్యాదులందాయి. ఎంవోయూలు కుదుర్చుకొని, కొలాబరేషన్‌లో అడ్మిషన్లు తీసుకోవడం నిబంధనలకు విరుద్ధమని ఉన్నత విద్యామండలి వర్గాలు తెలిపాయి. ఇవి కాలేజీలా? కన్సల్టెన్సీలా? వేటి ఆధారంగా అడ్మిషన్లు తీసుకుంటున్నాయనే అంశాలపై స్పష్టతనివ్వాలని కోరుతూ నోటీసులు ఇవ్వనున్నట్టు తెలిసింది.

విద్యార్థులతో పనులు చేయించడం దుర్మార్గం

అద్దె భవనాల సమస్యను తక్షణమే పరిష్కరించాలి : జాన్‌వెస్లీ

హైదరాబాద్, జూన్ 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో 240 గురుకులాల్లో 1200 మంది అసిస్టెంట్ కేర్‌టేకర్ పోస్టులను తొలగించి, విద్యార్థులతో టాయిలెట్స్, తరగతి గదులు, విద్యాసంస్థ ఆవరణలను శుభ్రం చేయించాలని నిర్ణయించడం దుర్మార్గమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ఆగ్రహం వ్యక్తంచేశారు. నిరుడు గురుకులాల మెయింటెనెన్స్, స్వీపింగ్, శానిటేషన్ కోసం ప్రభుత్వం నిధులు కేటాయించేదని, ప్రస్తుతం వాటిని ప్రభుత్వం నిలిపివేడయం దారుణమని మండిపడ్డారు. బాధ్యతాయుత స్థానాల్లో పనిచేస్తూ.. విద్యార్థుల గురించి అనుచితంగా మాట్లాడిన గురుకుల కార్యదర్శి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 662 గురుకులాల అద్దె భవనాలకు రూ.215 కోట్లు అద్దె చెల్లించకపోవడంతో భవన యజమానులు తాళాలు వేసుకున్నారని, విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఈనెల 5న బ్రహ్మాండమైన విడుదల

సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘట్ | SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం | SVC శివశక్తి 70 ఎంఎంఎ/సి - కాప్రా
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ | శ్రీసాయిరాం 70 ఎంఎం ఎ/సి - మల్కాజ్‌గిరి
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | టిఎన్ఆర్ - కొంపల్లి | ప్లాటినమ్ - గచ్చిబౌలి
పీవీఆర్ కె - బంజారాహిల్స్ | ఐనాక్స్ - బంజారాహిల్స్ | ఎంక్యూబ్ - అత్తాపూర్
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | పీవీ స్క్వేర్ - ఉప్పల్
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | ఎం.పి.మాల్ - కాచిగూడ | ఎం.జె.ఆర్ - నారపల్లి
పీవీఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ | జిపిఆర్ - కూకట్‌పల్లి
పీవీఆర్ గలేరియా - పంజాగుట్ట | అశోక ఎ/సి - వైజంక్షన్ | ఏషియన్‌రాఖిక - కాప్రా
పీవీఆర్ పీవీఆర్ - ఎర్రమంజిల్ | ఎఎంఆర్ - మౌలాలి | పీనీస్లావెట్ ఎ/సి - కొంపల్లి
పీవీఆర్ పీవీఆర్ - మూసారంబాగ్ | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
పీవీఆర్ ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి | ఎఎంబి - గచ్చిబౌలి | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
పీవీఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - ఐడీపీఎల్ | షా కాంప్లెక్స్ - చింతల్
పీవీఆర్ PRISM మాల్ - గచ్చిబౌలి | మీరజ్ సినిమాస్ - చందానగర్ | టివోలి - సికింద్రాబాద్
లులు మాల్ - కూకట్‌పల్లి | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి | విజయలక్ష్మి - ఎల్‌బినగర్
CCPL - మల్కాజ్‌గిరి | లక్ష్మీనరసింహ - మియాపూర్ | టిపీమార్ట్ - ఆర్.సి.పురం
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ | ప్రైమాల్ - సనత్‌నగర్ | జెపీ ఎ/సి - చందానగర్
మంత్రామాల్ - అత్తాపూర్ | సుధ - శాలిబండ
విశ్వనాథ్ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | తాట్కూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్
భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి | విమల్ 70 ఎంఎం ఎ/సి - బాలానగర్
కోణార్క్ 70 ఎంఎం ఎ/సి- దిల్‌సుఖ్‌నగర్ | రామకృష్ణ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్
సర్తకి 70 ఎంఎం ఎ/సి - అల్వాల్ | గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ
సాయిరంగ 70 ఎంఎం ఎ/సి - మియాపూర్ | మహాలక్ష్మి 70 ఎంఎం ఎ/సి - కొత్తపేట
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఎ/సి - మాదాపూర్ | ఏషియన్ జ్యోతి 70 ఎంఎం ఎ/సి- ఆర్.సి.పురం
భుజంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల | విఎల్ఎస్ శ్రీదేవి 70 ఎంఎం ఎ/సి - చిలకలగూడ
సుష్మ 70 ఎంఎం ఎ/సి - వనస్థలిపురం | సెన్సేషన్ కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఖైరతాబాద్
శ్రీరాములు 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్ | వెంకటరమణ పద్మావతి 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
విజేత 70 ఎంఎం ఎ/సి - బోరబండ | ఏషియన్ స్వప్న 70 ఎంఎం ఎ/సి -కాటేదాన్
శ్రీరమణ 70 ఎంఎం ఎ/సి - అంబర్‌పేట్ | శ్రీప్రేమ 70 ఎంఎం ఎ/సి - తుక్కుగూడ
అలంకార్ 70 ఎంఎం ఎ/సి - లంగర్‌హౌస్ | గణేష్ 70 ఎంఎం ఎ/సి - శంషాబాద్
శ్రీకృష్ణ 70 ఎంఎం ఎ/సి - ఉప్పల్ | ముకుంద్ 70 ఎంఎం ఎ/సి - మేడ్చల్
తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ | సంతోష్ 70 ఎంఎం ఎ/సి - ఇబ్రహీంపట్నం
వైజయంతి 70 ఎంఎం ఎ/సి - నాచారం | జగదాంబ 70 ఎంఎం ఎ/సి -ఘట్‌కేసర్

BLOCK BUSTER | నేడే చూడండి

దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00,2.15,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
SVC శ్రీలక్ష్మీ ఇంద్రనాగేంద్ర - కర్నన్‌ఘట్ 11.15,2.30,6.15,9.30 | SVC శివశక్తి 70 ఎంఎంఎ/సి - కాప్రా 11.15,2.30,6.15,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 11.15,2.30,6.15,9.30 | శ్రీ సాయిరాం ఎ/సి - మల్కాజ్‌గిరి 11.15,2.30,6.15,10.00
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | మల్లిఖార్జున ఎ/సి - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15 | గోకుల్ 70 ఎంఎం ఎ/సి - ఎర్రగడ్డ 11.30,2.30,6.30,9.30
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.35,2.25,5.15,8.05,11.00 | సుధ - శాలిబండ 11.30,2.40,5.35,8.00,11.10 | ప్రైమాల్ - సనత్‌నగర్ 11.30,5.00,10.00
పీవీఆర్ కె - బంజారాహిల్స్ 10.00,1.10,7.50,11.00 | టిఎన్ఆర్ - కొంపల్లి 10.30,1.40,4.50,8.00,9.3,11.10 | ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.00,2.30,8.00,10.30
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.20,1.30,4.40,7.50,11.00 | ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.10,1.20,4.30,7.40,10.50 | ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.30,1.35,4.35,7.30,10.35
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.00,1.10,4.20,7.30,10.40 | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 10.10,1.20,4.30,7.40,10.50 | పీవీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.35,4.35,7.30,10.40
పీవీఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 10.10,1.20,4.30,7.40,10.50 | ఎం.పి.మాల్ - కాచిగూడ 10.10,1.20,4.30,7.40,10.50 | ఎం.జె.ఆర్ - నారపల్లి 10.20,1.35,4.35,7.30,10.35
పీవీఆర్ గలేరియా - పంజాగుట్ట 10.40,1.50,5.00,7.20,10.30 | సత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 10.10,1.20,4.30,7.40,10.50 | జిపిఆర్ - కూకట్‌పల్లి 10.15,1.15,4.30,7.30,10.30
పీవీఆర్ పీవీఆర్ - ఎర్రమంజిల్ 11.15,2.25,4.40,7.50,11.00 | అశోక ఎ/సి - వైజంక్షన్ 10.10,1.20,4.30,7.40,10.50 | ఏషియన్‌రాఖిక - కాప్రా 10.30,1.35,4.35,7.30,10.35
పీవీఆర్ పీవీఆర్ - మూసారంబాగ్ 10.40,1.50,4.55,7.30,10.40 | ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.15,4.20,7.30,10.45 | పీనీస్లావెట్ ఎ/సి - కొంపల్లి 10.25,1.35,4.35,7.30,10.35
పీవీఆర్ ప్రెస్టిజ్ ప్రైమ్ - గచ్చిబౌలి 10.35,4.30,7.40,10.50 | ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.25,1.35,4.35,7.30,10.35 | లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్ 11.15,2.15,6.30,9.30
పీవీఆర్ ఐకాన్ - హైటెక్ సిటీ 11.15,2.25,4.40,7.50,11.00 | ఎఎంబి - గచ్చిబౌలి 10.30,1.15,4.45,7.35,10.40 | శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.15,6.30,9.30
పీవీఆర్ ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.15,1.30,4.40,7.50,11.00 | మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్ 10.20,4.20,7.30,10.40 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.30,1.35,4.20,7.45,10.50
పీవీఆర్ PRISM మాల్ - గచ్చిబౌలి 10.25,1.35,7.30,10.40 | మీరజ్ సినిమాస్ - ఐడీపీఎల్ 10.20,1.30,7.30,10.40 | షా కాంప్లెక్స్ - చింతల్ 11.15,2.00,6.00,9.15
లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,1.40,4.50,8.00,11.10 | మీరజ్ సినిమాస్ - చందానగర్ 10.20,1.30,7.30,10.40 | టివోలి - సికింద్రాబాద్ 10.20,1.20,4.30,7.40,10.50
CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.40,4.50,8.00,11.10 | రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 10.00,1.10,7.50,11.00 | విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.00,1.50,4.40,7.30,10.30
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 10.30,1.40,4.50,8.00,11.10 | లక్ష్మీనరసింహ - మియాపూర్ 10.00,1.10,7.50,11.00 | పీనీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.35,7.30,10.35
మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.40,4.50,8.00,11.10 | జెపీ ఎ/సి - చందానగర్ 10.25,1.35,4.35,7.30,10.35
మహాలక్ష్మి కాంప్లెక్స్ ఎ/సి - కొత్తపేట 11.15,2.30,6.15,9.45 | సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 11.30,2.45,6.30,9.45
తాట్కూరి కాంప్లెక్స్ 70 ఎంఎం ఎ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00 | తారకరామ - కాచిగూడ 2.00, 9.00PM
ప్రశాంత్ 70 ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00 | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,2.45,6.00,9.15
రంగ 70 ఎంఎం ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00 | లక్ష్మి కళామందిర్ - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
రాజ్యలక్ష్మి 70ఎంఎం-ఉప్పల్ 11.00,2.00,6.00,9.00 | ఏషియన్ స్వప్న 70ఎంఎం-కాటేదాన్ 11.30,2.15,6.30,9.30
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00 | అలంకార్ 70 ఎంఎం ఎ/సి-లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సంపూర్ణ 70 - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00 | శ్రీప్రేమ 70ఎంఎం-తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
వైజయంతి 70-నాచారం 11.00,2.00,6.00,9.00 | గణేష్ 70ఎంఎం-శంషాబాద్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ 70ఎంఎం-మియాపూర్ 11.00,2.00,6.00,9.00 | ముకుంద్ 70ఎంఎం-మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
బిఆర్ హైటెక్ 70-మాదాపూర్ 11.30,2.30,6.00,9.15 | జగదాంబ 70ఎంఎం-ఘట్‌కేసర్ 11.30,2.45,6.30,9.45
రామకృష్ణ 70ఎంఎం-అబిడ్స్ 11.30,2.30,6.00,9.15 | సంతోష్ 70ఎంఎం-ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
విఎల్ఎస్ శ్రీదేవి 70ఎంఎం-చిలకలగూడ 11.15,2.30,6.00,9.15 | శ్రీకృష్ణ 70ఎంఎం-అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
వెంకటేశ్వర 70ఎంఎం-గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

ఈనెల 6న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్‌టిసి క్రాస్ రోడ్స్
ఎఎంబి 70 ఎంఎం ఎ/సి-గచ్చిబౌలి | లక్ష్మీకళ 70 ఎంఎం ఎ/సి - మూసాపేట్
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ | సుధ - శాలిబండ | ప్లాటినమ్ - గచ్చిబౌలి
పీవీఆర్ కె - బంజారాహిల్స్ | టిఎన్ఆర్ - కొంపల్లి | ఎంక్యూబ్ - అత్తాపూర్
పీవీఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట | ఐనాక్స్ - బంజారాహిల్స్ | పీవీ స్క్వేర్ - ఉప్పల్
పీవీఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ | జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ | ఎం.జె.ఆర్ - నారపల్లి
పీవీఆర్ నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి | ఎం.పి.మాల్ - కాచి